క్లుప్తంగా

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు: ఆమనగల్లు ప్రభుత్వాస్పత్రిలో సోమవారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ పీఆర్‌ఓ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

‘కళలను ప్రోత్సహిద్దాం’

తలకొండపల్లి: కనుమరుగవుతున్న కళలను ఆదరించాలని సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. మండల పరిధిలోని చంద్రధనలో హన్‌మాన్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి వీధి నాటకాన్ని కళాకారులు నిర్వహించారు. 4 రోజులుగా ప్రదర్శించిన వీధి నాటకం శనివారం రాత్రితో ముగిసింది. ఈ సందర్భంగా ఆదివారం సర్పంచ్ వ్యక్తిగతంగా కళాకారులకు రూ.11,116 ఆర్థిక సహాయం అందజేశారు. వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాణి, రాజుయాదవ్, వెంకటేశ్, కృష్ణవేణి, రేణుక, యాదయ్య, దామోదర్, మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్, నరసింహగౌడ్, నరేష్, శివ, శివానంద, రమేష్, శేఖర్, శ్రీను, తిరుపతయ్య, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

కౌన్సిలర్లు లక్ష్మణ్, చెన్నకేశవులు

ఆమనగల్లు: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు సూచించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటేశ్, టిల్లుయాదవ్, యాదగిరి, శ్రీనివాస్, రవి, రాజు, మహేశ్, రమేశ్, యాదయ్య, సాయి, శ్రీకాంత్, మల్లేశ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి

కార్యకర్తల సమావేశంలో నాయకులు

తుర్కయంజాల్: బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని దండు మైలారం మాజీ సర్పంచ్ చీమల జగన్నాథం కోరారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని 10వ వార్డులో ఆ పార్టీ వార్డు అధ్యక్షులు నల్లవెల్లి కార్తీక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. మాజీ సర్పంచ్ దశరథ, నాయకులు నరేందర్, జగన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతమే లక్ష్యం..

అబ్దుల్లాపూర్‌మెట్: బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గండిచెరువు గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ పరిశీలకుడు, యాచారం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాషా అన్నారు. ఆదివారం గండిచెరువు గ్రామశాఖ అధ్యక్షుడు పూజారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పూజారి చక్రవర్తిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బీఆర్‌ఎస్ సన్నాహక మరియు కార్యకర్తల సమావేశానికి భాషా హాజరయ్యారు. ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సందీప్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: రాయపోల్ గ్రామంలో వీఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మంచినీటి సరఫరా కేంద్రాన్ని ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఐ కుకుడాల సందీప్‌రెడ్డి సహకారంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. శుద్ధిచేసిన మంచినీటిని గ్రామస్తులకు ఉచితంగా అందించనున్నారు. ఎన్‌ఆర్‌ఐ సందీప్‌రెడ్డి, సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, ఉపసర్పంచ్ బాలరాజు, ఎంపీటీసీలు శ్రీశైలం, జ్యోతిబాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఈశ్వర్, పాఠశాల చైర్మన్ అరుణ, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్యవంశీగార్డెన్ సిటీ నూతన కార్యవర్గం

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధిలోని లక్ష్మారెడ్డిపాలెంలో గల సూర్యవంశీ గార్డెన్ సిటీలో ఆదివారం కాలనీవాసుల సమావేశంలో నూతన కార్యవర్గ విస్తరణ జరిగింది. సూర్య వంశీ గార్డెన్ సిటీ కాలనీ అధ్యక్షుడిగా ఏపాల నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నక్కల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పొలగోని భాస్కర్, కడగంచి ఇస్తారి, శ్యామ్ సుందర్ రెడ్డి, మామిడి జంగారెడ్డి సహాయ కార్యదర్శులుగా రవీందర్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, కోశాధికారిగా దీన్‌దయాల్‌రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగా రాజేష్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా క్రాంతికుమార్, ప్రణయ్, సలహాదారులుగా వెంకట్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరిరెడ్డి, సంయుక్తకార్యదర్శులుగా రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఆదిబట్లలో అభివృద్ధి పరుగులు



ఇటీవల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

- మౌలిక వసతుల కల్పనకు రూ.5 కోట్ల టీయూఎఫ్‌ఐడీసీ నిధులు
- శరవేగంగా రోడ్లు, వీధి దీపాలు, వైకుంఠధామాల పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఐటీ పరిశ్రమలతో పాటు టాటా సంస్థలకు నెలవుగా మారింది. దీనికి తోడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎలక్ట్రానిక్ దిగ్గజ కంపెనీలు ఇక్కడే వెలిశాయి. ఆయా కంపెనీల రాకతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పలు మార్లు మంత్రి కేటీఆర్‌ని కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు నెలరోజుల క్రితం ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.5కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా ఈ నిధులు మంజూరు చేశారు.

అభివృద్ధి పనులకు నిధులు..

మున్సిపాలిటీ పాలకవర్గం సమావేశం ద్వారా వార్డులవారీగా నిధులు వెచ్చించారు. బొంగ్లూర్ నుంచి ఔటర్‌రింగ్‌రోడ్డు సర్వీస్ రోడ్డు వరకు బీటీ, సీసీ రోడ్ల కోసం రూ.1.60 కోట్లు, సాగర్ రహదారి నుంచి మెట్రోసిటీ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు, బొంగ్లూర్ లోని గోపాల్‌రెడ్డి ఇంటి నుంచి రాఘవేంద్ర కాలనీ వరకు బీటీ రోడ్డుకు రూ.65 లక్షలు, పటేల్‌గూడ వైకుంఠధామం నుంచి పటేల్‌గూడ పాఠశాల వరకు సీసీ రోడ్డు కోసం రూ.60 లక్షలు, కొంగరకలాన్‌లోని సాంబయ్య హోటల్ నుంచి తండా రోడ్డుకు రూ.60 లక్షలు, కొంగరకలాన్‌లో తాగునీటి సంపు నిర్మాణం కోసం రూ.45 లక్షలు, బొంగ్లూర్ గేటు నుంచి మంగళ్‌పల్లి వరకు మెయిన్‌రోడ్డు వెంట వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆయా పనులను 15 రోజుల క్రితం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. నెల రోజుల్లో ఆయా పనులను పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

ఎమ్మెల్యే కృషితోనే..



మున్సిపాలిటీకి సంబంధించి నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ ఆశించిన మేర అభివృద్ధి జరగడం లేదు. ప్రస్తుతంపాలకవర్గం, అధికారులు చొరవతో పనులు కొనసాగుతున్నాయి. టీయూఎఫ్ఐడీసీ నిధులు రాబట్టేందుకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషి ఎంతో ఉంది. ఇకనైనా అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి. పనులను పర్యవేక్షించాలి.

– కృష్ణంరాజు, కౌన్సిలర్, ఆదిబట్ల మున్సిపాలిటీ

పెండింగ్ పనులు పూర్తిచేస్తాం



మున్సిపాలిటీ సాధారణ నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి పనులు చేపట్టాం. అదే తరహాలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రావడం చాలా సంతోషం. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు పనులను త్వరగా పూర్తిచేసేలా కృషిచేస్తాం. అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలి.

– అమరేందర్‌రెడ్డి, కమిషనర్, ఆదిబట్ల

ప్రతి పల్లె, తండాకు బీటీ రోడ్డు



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: ప్రతి పల్లె, ప్రతి తండాకు బీటీరోడ్లు నిర్మించడమే లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మాడ్గుల మండలంలోని పడమటితండా, చెట్లగుట్టతండా, కుబ్యాతండా, మక్తతండా, జర్పులతండాకు సంబంధించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ఎమ్మెల్యే జైపల్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలు, తండాలకు బీటీరోడ్డు నిర్మిస్తామన్నారు. ఆమనగల్లుకు పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని, త్వరలో మరిన్ని డివిజన్ కార్యాలయాలు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఆయా కార్యక్రమాల్లో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రవితేజ, మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్, సర్పంచ్‌లు హన్మానాయక్, యాదిరెడ్డి, పుష్పలత, జంగయ్య, శ్రీనివాస్, ఎంపీటీసీ భారతి, గోపి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న అనంతరెడ్డి

వైస్ ఎంపీపీ అనంతరెడ్డి

ఆమనగల్లు: ప్రజలందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. మంగళపల్లి గ్రామంలో మండల పరిషత్, జిల్లా పరిషత్, ఈజీఎస్ నిధుల నుంచి రూ.7 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. త్వరలో మండల మహిళా సమాఖ్య భవనం పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. మంగళపల్లి నుంచి చెన్నారం రోడ్డులో బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అంగీకరించారని త్వరలో నిధులు మంజూరవుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ ఉప సర్పంచ్ మురళి, నాయకులు చంద్రమౌళి, మాధవ రెడ్డి, నర్సింహ, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, తానయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం

ఆవిర్భావ దినోత్సవంలో ఏబీవీపీ నేతలు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద ఏబీవీపీ జెండాను రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యుడు గోరటి భరత్ ఆవిష్కరించారు. 1949 జూలై 9న ఆవిర్భవించిన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా గుర్తింపు పొందిందని చెప్పారు. విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్, ఏబీవీపీ పూర్వ నాయకులు శ్రీశైలంయాదవ్, రవి, శ్రీను, శ్రీశైలం, శివయాదవ్, పవన్‌కళ్యాణ్, ప్రవీన్, నాయకులు సురేశ్, సాయి, తరుణ్, సుమన్, శివ, శంకర్, బద్రు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాలలో..

కడ్తాల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జెండాను ఏబీవీపీ అఖిలభారత రాష్ట్రీయ కళామంచ్ ప్రముఖ్ నిరంజన్‌జీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్రీరామ్, శ్రీకాంత్, నేనావత్ శ్రీకాంత్, భగీరథ్, మహేశ్, అనిల్, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కుమార్, మురళి, చంటి, శ్రీకాంత్, బాలు, రాహుల్, సందీప్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో

తలకొండపల్లి: మండల కేంద్రంలో ఆదివారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి ఆ సంఘం నాయకుడు కట్టమల్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏబీవీపీ ఉద్యమాల ఫలితంగానే అనేక విద్యారంగ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. ఆ సంఘం నాయకులు రాజు పాల్గొన్నారు.



ఆమనగల్లు: ఆవిర్భావ వేడుకలో ఏబీవీపీ నాయకులు

యాచారం మండలంలో..

యాచారం: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాల్, యాచారం తదితర గ్రామాల్లో ఏబీవీపీ విద్యార్థులు జెండావిష్కరణలు చేశారు. విద్యార్థి సమస్యలపై, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై నాటి నుంచి నేటి వరకు ఏబీవీపీ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో నాయకులు శివకృష్ణ, నరేందర్‌గౌడ్, గణేష్, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

‘సూరజ్‌నగర్’ నూతన కమిటీ ఎన్నిక

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని సూరజ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చల్లా లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు చెక్క ధన్‌రాజ్, యాట శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమటం చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి వీఆర్ బి.రెడ్డి, డి.పర్వతాలు, మల్లేష్ యాదవ్, కోశాధికారి రమేష్ గుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శి వలిగె వెంకటేష్, రమావత్ లక్ష్మీ నాయక్, ఆడిట్ సభ్యులుగా కె.రామానుజ బాబు, వెంకటేశ్వర్, గౌరవ సలహాదారులు సురేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా బాలు, రాజు, విజయ్‌కుమార్, శంకర్‌రావు, గౌరవ ముఖ్య సలహాదారులుగా వెంకటేష్, రఘుమారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తిరుపతయ్యగౌడ్‌ను ఎన్నుకున్నారు.

‘మండలం కేంద్రంగా ప్రకటించండి’

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఆ గ్రామ జేఏసీ నాయకులు డిమాండ్‌చేశారు. ఈ మేరకు ఆదివారం మంత్రి హరీశ్‌రావును సిద్దిపేట్ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి చెప్పినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, శరత్‌చంద్రశర్మ, రేణురెడ్డి, జంగయ్య, రాజేందర్, శ్రీధర్, మచ్చేందర్, కృష్ణ, డేవిడ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలు ఆదివారానికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. మండల ఏర్పాటుకు సహకరిస్తానిని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మగుడి కాలనీకి చెందిన బొబ్బిలి మారయ్య ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు నాగిళ్ల జగన్ పరామర్శించి ట్రస్టు తరపున రూ.3 వేలు అందజేశారు. స్థానిక నాయకులు శేఖర్, అంజద్‌ఖాన్, మైసయ్య, మహేశ్, శివ, శేఖర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.5వేలు అందజేత..

ఆమనగల్లు పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు రాజు తండ్రి.. రాములు ఇటీవల మృతిచెందడంతో ఆదివారం చల్లా వంశీచంద్‌రెడ్డి రాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజుకు వ్యక్తిగతంగా రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణానాయక్, నాయకులు ఖాదర్, శ్రీశైలం, రాఘవేందర్, సురేశ్‌నాయక్, కరీం, శ్రీకాంత్, శేఖర్, హరిలాల్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

జంగయ్య కుటుంబానికి..

మంచాల: జంగయ్య కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాంరెడ్డి అన్నారు. ఆదివారం చిత్తాపూర్ గ్రామంలో జంగయ్య దశదిన కర్మలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జంగయ్య భార్యకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలేష్, కిషన్,శ్రీనివాస్, విజయ్‌కుమార్, మైసయ్య, జంగయ్య, నర్సింగ్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



ఆమనగల్లు: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: ప్రజారోగ్యమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరైన చెక్కులను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్, నాయకులు సంజయాదవ్, సురేందర్‌రెడ్డి, బాబా, శ్రీనివాస్‌రెడ్డి, జగన్, పోలెపల్లి సర్పంచ్ బాల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన సరోజకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.16,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరయ్యింది. ఆదివారం మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి, రామస్వామి, శ్రీకాంత్, దస్తగిరి, లక్ష్మీనారాయణగౌడ్, వెంకటయ్య, శంరయ్య, రాఘవాచారి, పరంధాములు, మల్లేష్, సత్యం పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట కాంగ్రెస్ నూతన కార్యవర్గం

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పట్టణ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఆదివారం పీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి ప్రకటించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గిరీష్, మధుసూదన్‌రెడ్డి, జగన్మోహన్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, దేవేందర్, బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శులుగా కొండల్‌గౌడ్, జైహింద్‌గౌడ్, గిరీష్‌కుమార్, రవీందర్‌రెడ్డి, బస్వరాజ్, రాజు, కోశాధికారిగా బాబూగౌడ్‌తో పాటు కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను నియమించి ఈమేరకు వారికి నియామక పత్రాలను అందజేశారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

యాచారం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని యాచారం మండల మాజీ పీఏసీఎస్ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం యాచారం, గాండ్లగూడెం, మొగుళ్లవంపు గ్రామాల పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం యాచారం గ్రామశాఖ అధ్యక్షుడిగా రెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మస్కు అనిల్, ఉపాధ్యక్షులుగా బాషా, కృష్ణను ఎన్నుకున్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యాచారం: నక్కర్తమేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987–88 బ్యాచ్ విద్యార్థులు

యాచారం: మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. పాఠశాలకు చెందిన 1987–88 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఒక్కచోట సందడి చేశారు. 34 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థి, నక్కర్తమేడిపల్లి మాజీ సర్పంచ్ బోడ కృష్ణ అన్నారు.



మంచాల: ఆరుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987–88 బ్యాచ్ విద్యార్థులు

35 ఏళ్ల అనంతరం..

మంచాల: ఆరుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987–88 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అంతా ఒక్కచోట చేరి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చదువుకునే రోజుల్లో తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

ఫౌండేషన్ సేవలను విస్తృతం చేయాలి

- ఎన్‌ఆర్‌ఐ సందీప్‌రెడ్డి
- తాళ్లపల్లిగూడలో వీఆర్‌వన్ ఫౌండేషన్ విస్తృతస్థాయి సమావేశం



బ్రోచర్ విడుదల చేస్తున్న సందీప్‌రెడ్డి, సభ్యులు

మంచాల: మంచాల మండలంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించాలని ఎన్‌ఆర్‌ఐ కుకుడాల సందీప్‌రెడ్డి (అమెరికా) అన్నారు. మంచాల మండలంలోని తాళ్లపల్లిగూడ గ్రామంలో ఆదివారం వీఆర్‌వన్ ఫౌండేషన్ సంస్థ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించింది. నూతన కమిటీ ఎన్నిక కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రజలకు చేసిన సేవలకు సంబంధించిన ప్రత్యేక బ్రోచర్‌ను విడుదల చేశారు. అనంతరం సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు వీఆర్‌వన్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని అన్నారు. గ్రామాల్లో పేద ప్రజలకు విద్య, వైద్యం వంటి అంశాల్లో తమవంతు సహకారం అందించడమే గాకుండా నిరుపేదల ఇంటి నిర్మాణాలకు ఆర్థికసహాయం అందించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు, వికలాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌ల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు 13 వాటర్ ఫిల్టర్ల ఏర్పాటు వంటివి చేశామన్నారు. వికలాంగులకు, అంధులకు చేతి కర్రలు, చెవిటి వారికి యంత్రాలు అందించారు. గ్రామాల్లో దేవాలయాల నిర్మాణానికి సహాయం అందించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు భాగవతాలు, వీధి నాటకాలు కూడా నిర్వహించారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడదామని పిలుపునిచ్చారు. వీఆర్‌వన్ ఫౌండేషన్ నూతన కమిటీ చైర్మన్‌గా మరోసారి కుకుడాల అజితరెడ్డిని ఎన్నుకున్నారు. ఆ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భిక్షపతి, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మహంకాళి బోనాలు



ఇబ్రహీంపట్నం: బోనాల ఊరేగింపు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తువుల పూనకాల నడుమ యువకులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహిళలు మహంకాళి అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. గంగపుత్రులు ప్రత్యేకంగా తయారు చేసిన వలతో ఊరేగింపుగా తరలివచ్చారు. తొట్టెలు, అమ్మవార్ల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు.



యాచారం: బోనాలు సమర్పిస్తున్న మహిళలు

నక్కర్తమేడిపల్లిలో..

యాచారం: మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి గ్రామంలో ఆదివారం మహంకాళి బోనాలు వైభవంగా జరిగాయి. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

సమస్యలు పరిష్కరించండి

తుర్కయంజాల్: కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూశ్రీ సాయినగర్ కాలనీవాసులు ఆదివారం కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో వీధి దీపాలు వెలగడంలేదని, రోడ్లను శుభ్రం చేయడానికి పారిశుద్ధ్య సిబ్బంది సకాలంలో రావడం లేదని, మంచినీరు సరిపడా నీరు రావడం లేదని అన్నారు. కాలనీలోని పార్కు స్థలంలో ఓపెన్ జిమ్‌తో పాటు, సాగర్ రహదారిపై బస్టాప్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కాలనీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి,ఉపాధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి రాంప్రకాష్ పాల్గొన్నారు.